

సీతారాంపురంలో సర్టిఫికెట్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు, అధికారులు నాయకులు

'వైఎస్సార్ చేయూత' కోసం కుల ధ్రువీకరణ పత్రం అందజేత...

ఈమె పేరు కత్తి యశోద. కొత్తపట్నం మండలం మోటుమాల గ్రామం యానాది కాలనీకి చెందిన ఈమె గిరిజన కులానికి చెందిన మహిళ. కుల ధ్రువీకరణ పత్రం లేక వైఎస్సార్ చేయూత పథకానికి దూరమైంది. పొట్టకూటి కోసం కాలువలకు వెళ్లి చేపలు, రొయ్యలు పట్టుకుని అమ్ముకునేందుకే ఆమెకు సమయం సరిపోతోంది. ఒక్కపూట వెళ్లకపోయినా ఆమెకు పూట గడవదు. దాంతో కుల ధ్రువీకరణ పత్రం కోసం ఎక్కడికి వెళ్లాలో తెలియక అలాగే ఉండిపోయింది. వైఎస్సార్ చేయూత పథకం అందలేదు. ప్రస్తుతం ప్రభుత్వం నిర్వహిస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమంలో వలంటీర్ వచ్చి కుల ధ్రువీకరణ పత్రం కోసం అవసరమైన పత్రాలు తీసుకెళ్లి ఒకేఒక్క రోజులో కుల ధ్రువీకరణ పత్రం అందించారు. ఈసారి వైఎస్సార్ చేయూత పథకం నగదు అందుతుందని చెప్పారు. దీంతో జగనన్న సురక్ష కార్యక్రమం చేపట్టిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి రుణపడి ఉంటానని యశోద పేర్కొంది.



అర్హులందరికీ సర్టిఫికెట్లు, పథకాలు

- అందుకోసమే జగనన్న సురక్ష కార్యక్రమాలు
- సంతనూతలపాడు ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు



ఒంగోలులో సర్టిఫికెట్లు అందిస్తున్న మేయర్ గంగాడ సుజాత, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి

మద్దిపాడు: అర్హులైన ప్రతిఒక్కరికీ పథకాలు అందించేందుకు అవసరమైన సర్టిఫికెట్లు అందించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమాలు అమలుచేస్తున్నారని సంతనూతలపాడు ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు అన్నారు. మండలంలోని సీతారాంపురం గ్రామంలో బుధవారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. ఎన్నికల వరకే పార్టీలని, ఆ తర్వాత ప్రజలందరినీ ప్రభుత్వం సమానంగా చూడాలనేదే సీఎం జగనన్న ఉద్దేశమని తెలిపారు. అందులో భాగంగానే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సీఎం ప్రారంభించారన్నారు. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ వరకుమార్, ఎంపీపీ వాకా అరుణకోటిరెడ్డి, వైస్ ఎంపీపీ పైడిపాటి వెంకట్రావు, సొసైటీ ప్రతినిధి గట్టినేని అయ్యన్న, పూనాటి అప్పారావు, జేసీఎస్ కన్వీనర్ బత్తుల శ్రీనివాసరావు, మోరబోయిన సంజీవరావు, గుడ్డపాతల రవి, షేక్ బాబు, ఎంపీడీఓ శ్రీనివాసరావు, డీటీ ఆశాజ్యోతి, నందిపాడు సర్పంచ్ అరుణ శ్రీకాంత్, సీతారాంపురం సర్పంచ్ శివానందరావు, తదితరులు పాల్గొన్నారు.

నేలటూరులో...

మద్దిపాడు మండలంలోని నేలటూరులో తహసీల్దార్ ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈవో పీఆర్డీ సుబ్బారావు, వైఎస్సార్ సీపీ నాయకులు పాకనాటి మహానందరెడ్డి, మాలే అచ్యుత్‌రెడ్డి, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికీ మేలు

- ఒంగోలు మేయర్ గంగాడ సుజాత, మాజీ ఎమ్మెల్యేజంకె వెంకటరెడ్డి

ఒంగోలు సబర్బన్: జగనన్న సురక్ష కార్యక్రమంతో ప్రతి ఇంటికి మేలు జరుగుతుందని ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి అన్నారు. ఒంగోలు నగరంలోని 6, 7 డివిజన్లలో గల సచివాలయాల్లో బుధవారం జగనన్న సురక్ష కార్యక్రమాల్లో వారు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. నీలాయపాలెం, గోపాల్‌నగర్, కమ్మపాలెంలో నిర్వహించిన కార్యక్రమాల్లో పాల్గొని మాట్లాడారు. కమిషనర్ ఎం.వెంకటేశ్వరరావు, వైఎస్సార్ సీపీ నాయకులు కఠారి శంకర్, గోలి తిరుపతిరావు, కార్పొరేటర్లు చల్లా తిరుమలరావు, అసిస్టెంట్ కమిషనర్ వీరాంజనేయులు, ముస్లిం మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ సోఫియా, డీఈ పద్మజ, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో ఎన్నో ప్రయోజనాలు...

జగనన్న సురక్ష కార్యక్రమంతో ఎన్నో ప్రయోజనాలున్నాయని ఒంగోలు నగర కమిషనర్ ఎం.వెంకటేశ్వరరావు అన్నారు. నగరంలోని పెళ్లూరులో ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. వలంటీర్లు, సచివాలయ సిబ్బంది, 17వ డివిజన్ కార్పొరేటర్ నాగం వెంకట శేషయ్యతో జగనన్న సురక్ష కార్యక్రమం గురించి వివరించారు.

పథకాలన్నీ సక్రమంగా అమలు చేయడమే ప్రభుత్వ లక్ష్యం...

ఒంగోలు రూరల్: రాష్ట్ర ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా అర్హులైన ప్రతిఒక్కరికీ పథకాలు అందజేసేందుకు కృషి చేస్తోందని ఒంగోలు డీఎల్‌డీఓ ఉషారాణి అన్నారు. సర్పంచ్ జి.కోటేశ్వరరావు అధ్యక్షతన కరవది సచివాలయం-2లో బుధవారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. పలువురు లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందజేశారు. దివ్యాంగ వలంటీర్ యేసమ్మను సన్మానించారు. మొత్తం 1070 సర్టిఫికెట్లు అందించారు. ఎంపీపీ పి.మల్లికార్జునరెడ్డి, తహసీల్దార్ పి.మురళి, ఎంపీడీవో అజిత, సొసైటీ చైర్మన్ వాకా కృష్ణారెడ్డి, ఎంపీటీసీ మన్నే శ్రీనివాసరావు, ఎంపీటీసీ-2 కోమలి, ఒంగోలు ఈవోఆర్డీ రమణమ్మ, గ్రామ కార్యదర్శులు నారాయణకుమార్, శ్రీలక్ష్మి, గృహసారథులు పాల్గొన్నారు.

పల్లె ప్రజలకు జగనన్న సురక్ష గొప్ప వరం...

కొత్తపట్నం: పల్లె ప్రజలకు జగనన్న సురక్ష కార్యక్రమం గొప్ప వరం లాంటిదని డీఎల్‌డీవో ఉషారాణి అన్నారు. మండలంలోని మోటుమాల, కె.పల్లెపాలెంలో బుధవారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కె.పల్లెపాలెంలో సర్పంచ్ విశ్వనాథపల్లి ఆనందరావు పాల్గొనగా, 225 మందికి సర్టిఫికెట్లు అందించారు. మోటుమాలలో 295 మందికి సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. తహసీల్దార్ బీవీ రమణారావు, ఎంపీడీవో డాక్టర్ పి.సుజాత, డిప్యూటీ తహసీల్దార్ అర్జున్‌రెడ్డి, ఈవోఆర్డీ ఏ బాలచెన్నయ్య, మోటుమాల సర్పంచ్ కోడూరి గోపి, కార్యదర్శి వెంకటేశ్వరరెడ్డి, వైఎస్సార్ సీపీ గ్రామ అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, సచివాలయ కన్వీనర్ వెంకటరెడ్డి పాల్గొన్నారు.

జగనన్నతోనే గ్రామాల అభివృద్ధి : ఎమ్మెల్యే టీజేఆర్

నాగులుప్పలపాడు: గ్రామాల్లో గతంలో ఎన్నడూ చూడని అభివృద్ధి, సంక్షేమం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమని సంతనూతలపాడు ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు అన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా బుధవారం బీ నిడమానూరు, ఈదుమూడి గ్రామాల్లో నిర్వహించిన సభల్లో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఎమ్మెల్యే సుధాకర్‌బాబును బీ నిడమానూరు, ఈదుమూడి గ్రామ నాయకులు మారెడ్డి సుబ్బారెడ్డి, పులిచర్ల పరంధామిరెడ్డి, కూనం పూర్ణచంద్రరావు, గ్రామ సర్పంచ్‌లు వడ్డిముక్కల శ్రీనివాసరావు, బోలే లక్ష్మీ వీరాంజనేయులు, సాదరంగా ఆహ్వానించి శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ నలమలపు అంజమ్మ కృష్ణారెడ్డి, జెడ్పీటీసీ యాదల రత్నభారతి, ఆరోగ్యశ్రీ స్పెషల్ ఆఫీసర్ యాదల అశోక్‌బాబు, ఏఎంసీ చైర్మన్ మారెళ్ల బంగారుబాబు, తహసీల్దార్ సుజన్‌కుమార్, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పోలవరపు శ్రీమన్నారాయణ, కుమ్మారి సుధాకర్, మారెళ్ల వెంకట శేషయ్య, మారెడ్డి వీరారెడ్డి, పాలేరు నాగేశ్వరరావు, వైకుంఠ వీరాంజనేయులు, బోడపాటి హరిబాబు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

నాయుడుపాలెంలో...

చీమకుర్తి: మండలంలోని పీ నాయుడుపాలెం గ్రామంలో స్థానిక నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో 50 మందికి సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఎంపీడీఓ రాఘవేంద్ర, సర్పంచ్ కరుణప్రియ నాని, ఎంపీటీసీ అంజలి, మాజీ సర్పంచ్ రాఘవరెడ్డి, మాజీ ఎంపీటీసీ సుబ్బారెడ్డి, వెంకట రాజా, స్థానికులు పాల్గొన్నారు.



ఈదుమూడి సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు



కరవదిలో మాట్లాడుతున్న డీఎల్‌డీఓ ఉషారాణి

98 డీఎస్సీ అభ్యర్థులకు న్యాయం చేయండి



బూచేపల్లి శివప్రసాదరెడ్డికి వినతిపత్రం అందిస్తున్న 98 డీఎస్సీ అభ్యర్థులు

చీమకుర్తి: డీఎస్సీ-98 అభ్యర్థులకు న్యాయం చేయాలని కోరుతూ బుధవారం రాత్రి దర్శి మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డిని కలిసి వినతిపత్రం అందించారు. జిల్లాలో మొత్తం 726 పోస్టులుంటే.. కేవలం 167 మందికి మాత్రమే పోస్టింగ్ ఇచ్చారని, ఇంకా 561 మందికి పోస్టింగ్ ఇవ్వకపోవడంతో అన్యాయం జరిగిందని అన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి సమస్యను తీసుకెళ్లి న్యాయం చేస్తానని శివప్రసాదరెడ్డి భరోసా ఇచ్చినట్లు క్వాలిఫైడ్ టీచర్లు తెలిపారు. వినతిపత్రం అందించిన వారిలో వేమా పెద వెంకటేశ్వర్లు, ఆర్వీ నారాయణ, మస్తాన్, ఆచారి ఉన్నారు.

అదనపు పొగాకు కొనుగోలుకు అనుమతి

చీమకుర్తి: రైతులు అదనంగా పండించిన పొగాకును ఎలాంటి అపరాధ రుసుం లేకుండా వేలం కేంద్రాల ద్వారా కొనుగోలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వ వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ అనుమతిచ్చినట్లు పొగాకు బోర్డు ఈడీ అద్దంకి శ్రీధర్ బాబు తెలిపారని ఒంగోలు-1 వేలం కేంద్రం సూపరింటెండెంట్ రవికాంత్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దాని వలన రైతులు అనుమతికి మించి సాగు చేసిన పొగాకు కొనుగోలు చేసేందుకు మార్గం సుగమమైందని చెప్పారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ఉపాధ్యాయులకు వీడ్కోలు

చీమకుర్తి: ఇటీవల జరిగిన పదోన్నతి కౌన్సెలింగ్‌లో మండలంలోని పాటిమీద పాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నుంచి పదోన్నతి పొందిన టీచర్లు ఎస్ఎల్ శివపార్వతి, జయప్రద, సాంబశివరావును ఎంఈఓ ఎస్.వెంకటేశ్వర్లు చేతుల మీదుగా బుధవారం ఘనంగా సత్కరించారు. పాఠశాల హెచ్ఎం ఎస్కే శిలార్ సాహెబ్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా చెన్నకేశవస్వామి కల్యాణం

ఒంగోలు టౌన్: నగరంలోని కేశవస్వామిపేటలో ప్రసన్నచెన్నకేశవస్వామి దేవస్థానంలో శ్రవణ నక్షత్రం సందర్భంగా బుధవారం రాత్రి వెంకటేశ్వరస్వామి మాస కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ధర్మకర్తల మండలి చైర్మన్ ఈదుపల్లి గురునాథరావు, కార్యనిర్వహణాధికారి డి.రజనీకుమారి, సభ్యుడు కుర్రా ప్రసాద్‌బాబు పాల్గొన్నారు.

పేర్నమిట్ట పోలేరమ్మ గుడిలో చోరీ

ఒంగోలు టౌన్: స్థానిక పేర్నమిట్ట పోలేరమ్మ గుడిలో సోమవారం అర్ధరాత్రి చోరీ జరిగినట్లు ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గుడి వెనుక ఉన్న సిమెంట్ గ్రిల్స్‌ను పగులగొట్టి దొంగలు లోపలికి ప్రవేశించినట్లు తెలుస్తోంది. గుడిలో మూడు హుండీలు ఉండగా, దొంగలు వెంట తెచ్చుకున్న గడ్డపారలతో ఒక హుండీని పగులగొట్టి అందులో ఉన్న రూ.50 వేల వరకూ దొంగిలించినట్లు సమాచారం. మిగిలిన హుండీలను కూడా పగులగొట్టేందుకు ప్రయత్నిస్తుండగా శబ్దాలు విన్న స్థానికులు కేకలు వేయడంతో దొంగలు పరారైనట్లు తెలిసింది. ఆలయ కమిటీ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఒంగోలు తాలూకా పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం. పాత నిందితుడైన చిటితోటి మధు అలియాస్ తన్నీరు మధును అనుమానితుడిగా అదుపులోకి తీసుకుని గోప్యంగా విచారిస్తున్నట్లు తెలిసింది.

ప్రభుత్వ పెన్షనర్ల సంఘ నూతన కార్యవర్గం ఎన్నిక

చీమకుర్తి: ప్రభుత్వ పెన్షనర్ల సంఘ చీమకుర్తి మండల యూనిట్ నూతన కార్యవర్గాన్ని చీమకుర్తిలోని యూటీఎఫ్ భవన్‌లో బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా మర్రి లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శిగా బండ్ల డేవిడ్, అసోసియేట్ ప్రెసిడెంట్‌గా ఎస్కే ఆజాద్, గౌరవాధ్యక్షునిగా యూ.నారాయణ, ట్రెజరర్‌గా పీ సుబ్బారావు, మరికొంతమంది ఉపాధ్యక్షులను ఎన్నుకున్నారు.

మిరపనారు అమ్మే వారు రసీదులివ్వాలి



షేడ్‌నెట్‌లో మిరపనారును పరిశీలిస్తున్న హార్టీకల్చర్ ఆఫీసర్ ప్రత్యూష

మద్దిపాడు: మిరపనారు అమ్మే షేడ్‌నెట్ల యజమానులు తప్పనిసరిగా రైతులకు రసీదులు ఇవ్వాలని హార్టీకల్చర్ అధికారిణి డి.ప్రత్యూష సూచించారు. బుధవారం మండలంలోని కొలచనకోట, వెల్లంపల్లి, గుండ్లాపల్లి గ్రామాల పరిధిలో ఉన్న షేడ్‌నెట్లను ఆమె పరిశీలించారు. మిరప విత్తనాలకు సంబంధించిన వివరాలు రిజిస్టర్‌లో నమోదు చేయాలని యజమానులకు సూచించారు. ఆమె వెంట కొలచనకోట వీఏఏ హరితేజ ఉన్నారు.

రైతు సదస్సును విజయవంతం చేయాలి

నాగులుప్పలపాడు: గుండ్లకమ్మ ప్రాజెక్టుకు సరిపడినన్ని నిధులు విడుదల చేసి ప్రాజెక్టు పరిధిలో ఇంకా పెండింగ్‌లో ఉన్న పనులను సత్వరమే పూర్తి చేయాలని రైతు సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 20వ తేదీ గుండ్లకమ్మ ప్రాజెక్టు వద్ద చేపట్టిన రైతు సదస్సును విజయవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘ జిల్లా కార్యదర్శి వడ్డె హనుమారెడ్డి కోరారు. ఆ మేరకు బుధవారం నాగులుప్పలపాడులో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. కూనంనేని నాగార్జునరావు, మామిళ్లపల్లి హరిబాబు, చెరుకూరి వాసు, ఆంజనేయులు, రైతులు పాల్గొన్నారు.

రంగస్థల కళాకారులకు నంది అవార్డులపై హర్షం

ఒంగోలు టౌన్: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు రంగస్థల కళాకారులకు నంది అవార్డులు ఇవ్వనున్నట్లు ఏపీ ఎఫ్‌డీసీ చైర్మన్ పోసాని కృష్ణమురళి ప్రకటించడంపై ప్రకాశం జిల్లా పౌరాణిక కళాకారుల ఐక్యవేదిక అధ్యక్షుడు వాకా సంజీవరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి నిర్ణయం రంగస్థల కళాకారులకు ప్రోత్సాహాన్ని, ఉత్సాహాన్ని ఇస్తుందన్నారు.

విద్యార్థులకు నోట్ పుస్తకాల పంపిణీ



విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేస్తున్న ఎంపీటీసీ అహరోను

చీమకుర్తి: మండలంలోని ఆర్.ఎల్.పురం ఎయిడెడ్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు బుధవారం స్థానిక ఎంపీటీసీ వీ అహరోను చేతుల మీదుగా నోట్‌పుస్తకాలు, పలకలు, కాపీ రైటింగ్ పుస్తకాలు పంపిణీ చేశారు. పాఠశాల పూర్వ విద్యార్థి నూనె వెంకట సుబ్రహ్మణం ఆర్థిక సహకారంతో వాటిని అందించినట్లు హెచ్ఎం టీఎస్ దయామణి, కరస్పాండెంట్ వై.సుధాకర్‌సూరి తెలిపారు.